ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: విన్నకోటలో జరుగుతున్న 127ఎకరాల చేపల చెరువులకు సంబంధించిన సర్వేను వెంటనే నిలిపివేయాలంటూ సామాజిక వేత్త గాలంకి నాగేంద్రరావు బుధవారం తహసీల్దార్ బి.లోకరాజును కలిసి విన్నవించారు. కేవలం తన పొలం 50 సెంట్లను ఆక్రమించుకునేందుకే మాజీ ఐఏఎస్ రమేష్ ఈ సర్వేను చేయిస్తున్నారన్నారు. ఉప సభాపతి రఘురామకష్ణ ద్వారా జిల్లా కలెక్టర్‌తో పాటు ఇతర అధికారులను ఆదేశించి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని నాగేంద్రరావు ఆరోపించారు. కొద్ది నెలల క్రితం వెబ్‌ల్యాండ్‌లో లేని రెండున్నర ఎకరాల పొలాన్ని రమేష్ అక్రమంగా చేర్చారన్నారు. తన పొలం 50 సెంట్లను వెబ్‌ల్యాండ్‌లో రమేష్ చెబితే అధికారులు తొలగించటం అన్యాయమని వాపోయారు. తన పొలానికి సంబంధించిన అన్ని డాక్యుమెంట్స్‌ను అధికారులకు సమర్పించానని తెలిపారు. కాని వెబ్‌ల్యాండ్‌లో తన పొలాన్ని చేరనివ్వకుండా రమేష్ తన అధికార బలంతో అడ్డుకుంటున్నారని తెలిపారు. దీనిపై తహసీల్దార్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న రైతుల అర్జీలను పరిష్కరించడంలో భాగంగానే ఈ సర్వే చేయిస్తున్నామన్నారు. ఆయనకు హక్కు వచ్చేంత వరకు మిగిలిన రైతులకు సంబంధించిన సర్వే ఆపాలంటే అది కేవలం నిబంధనలకు విరుద్ధమేనని తేల్చి చెప్పారు.

ఆర్‌ఓ ప్లాంట్ బహూకరణ

ప్రజాశక్తి-మోపిదేవి: మోపిదేవి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానంలో యాత్రికుల సౌకర్యార్థం దాతలు మంచినీటి శుద్ధి చేసే వాటర్ ఫిల్టర్ ప్లాంట్ బహూకరించారు. నిత్య అన్నదాన ప్రసాదశాల యాత్రికులకు ఉపయోగపడే విధంగా పల్నాడు జిల్లా నాదెండ్ల గ్రామ వాస్తవ్యులు తేళ్ల విక్రమాదిత్య, సహస్ర, శ్రీవిద్య, కోటేశ్వరరావు బృందం బుధవారం రెండు లక్షల రూపాయలు విలువ కలిగిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను బహుకరించారు. ఆలయ కార్యనిర్వాహణ అధికారి దాసరి వరప్రసాదరావు దాతలను సత్కరించి ప్రసాదాలు అందజేశారు.



మైత్రీ ఫౌండేషన్ చేయూత

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మచిలీపట్నంలోని స్థానిక ముస్తాఖన్‌పేటలో నివాసం ఉంటున్న బొల్లం వెంకటేశ్వరరావు ఒక పండ్ల దుకాణంలో రోజూ వారి కూలి పని చేస్తున్నాడు. ప్రస్తుతం కేన్సర్‌కు వైద్యం చేయించుకుని ఇంటి వద్దనే ఉంటున్నారు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న మైత్రి ఫౌండేషన్ ప్రతినిధుల బుధవారం వారి కుటుంబానికి రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు, మైత్రీ ఫౌండేషన్ సభ్యులు శ్రవణం శివ మిత్ర బృందం రూ.5 వేలు అందజేశారు.



అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి : ఐద్వా

ప్రజాశక్తి-గన్నవరం

జి.కొండూరుకు చెందిన బాలికపై సామూహిక అత్యాచారం చేసిన ఎనిమిది మంది నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి బి.కీర్తి డిమాండ్ చేశారు. బుధవారం గన్నవరంలోని సంఘ కార్యాలయంలో జరిగిన మండల స్థాయి సమావేశంలో ఆమె మాట్లాడారు. వీరపనేని గూడెం స్నేహితురాలి ఇంటికి వచ్చిన జి.కొండూరుకు చెందిన బాలికపై గ్యాంగ్ రేప్ చేయడం సభ్య సమాజం తలదించుకునే విషయమన్నారు. గంజాయి తాగుతూ అల్లరి చిల్లరిగా తిరిగే యువకులు ఇలాంటి దుర్మార్గాలకు తెగబడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా సరఫరా అవుతుందని, ప్రభుత్వం మాటలు చెప్పడం తప్ప చేతల్లో గంజాయి లేకుండా చేయడానికి తీసుకుంటున్న చర్యలు నామమాత్రమని

విమర్శించారు. బుద్దవరం సర్పంచ్ బడుగు బాలమ్మ మాట్లాడుతూ బాలికకు పూర్తిస్థాయిలో వైద్యం చేయించడంతో పాటు ఆమె భవిష్యత్తుకు గ్యారెంటీ కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఐద్వా నాయకులు స్వరూపరాణి, సిహెచ్‌వి లక్ష్మి, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్ ఎడ్యుకేషన్ వర్క్‌షాప్

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండలంలోని అంగలూరు డైట్ కళాశాలలో ప్రథమ సంవత్సర ఛాత్రోపాధ్యాయులచే ఆర్ట్ ఎడ్యుకేషన్ వర్క్ షాప్‌ను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వివిధ రకాల వేస్ట్ మెటీరియల్స్ ఉపయోగించి చేసిన కళాకృతులు ప్రదర్శించారు. ఇటువంటి కార్యక్రమాలతో విద్యార్థులలో సృజనాత్మకత పెరుగుతుందని, బోధనలో నాణ్యత, ఆసక్తి పెరుగుతుందని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ లక్ష్మి నారాయణ, మోహినీ కుమారి, డాక్టర్ వినయ్ కుమార్, జయశ్రీ, ప్రకాశం, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

పది వేల మందికి అన్నదానం

ప్రజాశక్తి-నందివాడ: మండలంలోని జనార్ధనపురం (జొన్నపాడు) రేణుకా పుట్టలాంబ అమ్మవారి వార్షిక మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. యాత్రికులు వేలాదిగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం పది నుండి రాత్రి పది గంటల వరకు సుమారు పది వేల మందికి అన్న సమారాధన ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

మంచినీటి పైపులకు మరమ్మతులు

ప్రజాశక్తి-అవనిగడ్డ: పులిగడ్డ గ్రామపంచాయతీ పరిధిలో పంచాయతీ నుండి వసుమట్ల వెళ్లి వాటర్ పైపు దెబ్బతినడంతో ఆ గ్రామ ప్రజలు మంచిటీ ఎద్దడి ఎదుర్కొంటున్నారు. దీనితో స్పందించిన గ్రామ సర్పంచ్ దాసరి విజయ్‌కుమార్ వాటర్ పైపులు అందుకు సంబంధించిన పరికరాలను రప్పించి మరమ్మతులు చేయించారు. దీనితో ఆ గ్రామానికి నీటి సరఫరా పునరుద్ధరించారు. ఇందుకు సర్పంచ్ విజయకుమార్, గ్రామ కార్యదర్శి బి.అనితలకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

రైతులు పంట నమోదు చేయించుకోవాలి

ప్రజాశక్తి-చల్లపల్లి: ఈ నెల 21వ తేదీలోగా రైతులు ఈకేవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి జి.సాయిసింధు తెలిపారు. రబీ సీజన్ 2024-25 పంట నమోదు ప్రక్రియ పూర్తయిందని, 10,702 ఎకరాల్లో సాగు వివరాలను నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఇంకా ఈకేవైసి చేయించని రైతులు రైతు భరోసా కేంద్రాల్లోని వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని సూచించారు. పంట నమోదు ఈకేవైసీ పూర్తయిన రైతులకు మాత్రమే లబ్ధి చేకూరుతుందని, కొనుగోలు కేంద్రాలు ద్వారా ధాన్యం మద్దతు ధరకు కొనుగోలు చేయడానికి అవకాశం ఉంటుందని చెప్పారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి-ఘంటసాల: మహిళల ఆర్థికాభివృద్ధికి సమన్వయంతో పని చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుబ్బారావు అన్నారు. బుధవారం స్థానిక వెలుగు కార్యాలయం సమావేశ మందిరంలో పలు శాఖల సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎండివో మాట్లాడుతూ వెలుగు పథకం ద్వారా డ్వాక్రా మహిళలకు రుణాలు మంజూరు చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖాధికారి కె.మురళీకృష్ణ, ప్రకృతి వ్యవసాయ ప్రతినిధులు రాంబాబు, ఏపీఎం టి.శ్రీనివాసరావు, సీసీలు జానకి, నాగేశ్వరమ్మ, నరసమ్మ, అకౌంటెంట్ జానకి పాల్గొన్నారు.

ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేక కౌంటర్

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: ప్రజల సౌకర్యార్థం గుడ్లవల్లేరు పంచాయతీ కార్యాలయం వద్ద ఫిర్యాదులు స్వీకరించుటకు ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేసినట్లు గ్రామ కార్యదర్శి ఏజేయల్ నరసింహారావు బుధవారం తెలిపారు. ఎవరికైనా గ్రామంలో సమస్యలు ఉన్న యెడల పంచాయతీ వారు ఏర్పాటు చేసిన ఫిర్యాదుల బాక్సులో తమ ఫిర్యాదులను సమర్పించుకోవచ్చని తెలిపారు.

వ్యక్తిపై దాడి

ప్రజాశక్తి-కంకిపాడు : మండలంలోని జగన్నాథపురం గ్రామంలో ఒకరిపై దాడికి పాల్పడిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన వడ్లమాటి కాంతయ్యపై పెద్ద కుమారుడు ప్రకాష్‌రావు అతని కుటుంబ సభ్యులు దాడి చేస్తుండగా పక్కనే నివాసం ఉంటున్న కాంతయ్య చిన్న కుమారుడు వడ్లమాటి జాన్ మోజేష్ అతని కుటుంబ సభ్యులు అడ్డుకున్నారు. ఈ తరుణంలో ప్రకాష్‌రావు కుటుంబ సభ్యులు మోజేష్‌పై విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ ఘటనలో మోజేష్‌కు తీవ్ర గాయాలు కావడంతో విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అత్యాచార నిందితులను శిక్షించాలి : ఐద్వా

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లా ఎ.కొండూరు మండలానికి చెందిన బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన నిందితులను గుర్తించి, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కె శ్రీదేవి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 9న కృష్ణాజిల్లా వీరపునేని గూడెంలో జరిగే తిరునాళ్లకు వెళ్లిన బాలికను నిర్బంధించి ఎనిమిది మంది గంజాయి మత్తులో పలుమార్లు అత్యాచారం చేయడాన్ని ఐద్వా తీవ్రంగా ఖండిస్తుందన్నారు. బాలికను వారం రోజుల పాటు నిర్బంధించి ఆయా ప్రాంతాలు తిప్పుతూ పలువురు సామూహిక అత్యాచారానికి పాల్పడటం అత్యంత విచారకరం, దారుణమని పేర్కొన్నారు. నిందితుల్లో ఒకరు విద్యార్థి దశలో ఉన్నట్లుగా కూడా తెలిసిందన్నారు. ఎటువంటి వత్తిడులకు లొంగకుండా పోలీసులు నిందితులను తక్షణం అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించాలని కోరారు.

మొక్కజొన్న రైతులకు యాజమాన్య పద్ధతులపై అవగాహన

ప్రజాశక్తి - వీరులపాడు : మండలంలో జుజ్జూరు కేంద్రంలో పెద్ద బసవయ్య మొక్కజొన్న రైతు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నూజివీడు సీడ్ విత్తనాల కంపెనీ జిల్లా జనరల్ మేనేజర్ సాయిప్రసాద్ రైతులతో మాట్లాడుతూ రైతులు వ్యవసాయ పద్ధతుల్లో పెద్ద ఎత్తున మార్పు రావాలని కోరారు. అధిక ఎరువులు వాడటం వల్ల దిగుబడి తగ్గి నష్టాలొస్తాయన్నారు. రైతుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని నకిలీ విత్తనాలు పెద్ద ఎత్తున రైతులు దగ్గర చేరుతున్నాయని అలాంటి విత్తనాలు రైతులు వినియోగించి పెద్దఎత్తున నష్టపోయే పరిస్థితి ఉందని చెప్పారు. నూజివీడు సీడ్ రైతుల అవసరాలు దృష్టిలో పెట్టుకొని దిగుబడి పెంచాలని ఉద్దేశంతో శాస్త్రవేత్తల సూచనలు మేరకు అనేక రకాల శాంపిల్ సేకరించి నాణ్యమైన విత్తనాలు రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా మొక్కజొన్న విత్తనాలు రైతులకు అందించినట్లు, మంచి దిగుబడి వచ్చి రైతు లాభాల్లో ఉన్నట్లు తెలిపారు. ఇదే గ్రామంలో ఎకరానికి 40 క్వింటాల దిగబడి వచ్చిందని రైతుల ద్వారా తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. జుజ్జూరు జగన్నాథపురం నరసరావుపాలెం గ్రామానికి చెందిన రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మారావు పత్తిపాటి సునీలు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

వైసిపి కార్యకర్తలకు న్యాయం కోరుతూ లేఖ

ప్రజాశక్తి - వత్సవాయి : పెనుగంచిప్రోలు వైసిపి కార్యకర్తల అక్రమ అరెస్టుపై సరైన న్యాయం చేకూర్చాలని డిసిపి మహేష్ రాజ్‌కు వైసిపి జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ వినతి పత్రం అందజేసినట్లు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం విలేకరులతో మాట్లాడారు. సోమవారం తెల్లవారు జామున శ్రీ లక్ష్మి తిరుపతమ్మ అమ్మవారి చిన్న తిరునాళ్ల సందర్భంగా అమ్మవారికి ఆనవాయితీ ప్రకారం పసుపు - కుంకుమలు సమర్పించే క్రమంలో జరిగిన వివాదం, దాడి ఘటనలో 30 మంది వైసిపి కార్యకర్తలపై కేసు పెట్టడం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఘటనపై క్షుణ్ణంగా పరిశీలించా దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అవినాష్ లేఖ రాశారని తెలిపారు. తన్నీరు వెంట రాష్ట్ర ఎంపిపి సంఘాల అధ్యక్షులు మార్కపూడి గాంధీ, జిల్లా రైతు విభాగ అధ్యక్షులు ఏలూరి శివాజీ, విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ నంబూరి రవి, న్యాయవాది శివరాత్రి పృథ్వీ, కన్నమాల శామ్యూల్ పాల్గొన్నారు.

గర్భిణులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి - వత్సవాయి : ప్రతి మహిళ నిండు గర్భిణీ దశ నుంచి బిడ్డకు రెండు సంవత్సరాలు నిండే వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని చిల్లకల్లు ఐసిడిఎస్ సిడిపిఒ లక్ష్మీ భార్గవి అన్నారు. పెనుగంచిప్రోలు మండలంలోని సుబ్బాయి గూడెం గ్రామంలో ఐసిడిఎస్ ఆదేశాలు మేరకు గ్రేడ్ వన్ సూపర్వైజర్ ఉషారాణి ఆధ్వర్యంలో బుధవారం సుబ్బాయి గూడెం, పెనుగంచిప్రోలు 10లో సామాజిక వేడుకల్లో భాగంగా సుపోషణ దివస్ కార్యక్రమం నిర్వహించారు. బిడ్డకు కనీసం రెండు సంవత్సరాలు వరకు పాలు తాగిస్తే వ్యాధి నిరోధక శక్తి పెరగడమే కాకుండా వారు పిల్లలు హుషారుగా, చలాకీగా ఉంటారని అన్నారు. అంగన్వాడీ పరిధిలోని భర్తలు, అత్తలు, గర్భిణీలు బాలింతలు, లబ్ధిదారులకు తెలిపారు. పెనుగంచిప్రోలు మండల పరిధిలోని కొనకంచి ముళ్లపాడు, అన్ని గ్రామాల్లో కూడా సుపోషణ్ దివస్ కార్యక్రమం నిర్వహించారు.

విద్యుత్ కోతలతో ఇక్కట్లు..

పరీక్షల వేళ విద్యార్థులకు తప్పని తిప్పలు

ప్రజాశక్తి - కంచికచర్ల : నాణ్యమైన విద్యుత్ అందిస్తాం... విద్యుత్ ఛార్జీలు పెంచబోం అంటూ హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన కొద్దినెలల్లోనే ప్రజలపై విద్యుత్ భారాలు మోయటమే కాక, పరీక్షల సమయంలో విద్యుత్ కోథలూ ఎడా పెడా విధించటం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే సర్దుబాటు ఛార్జీల పేరుతో ప్రజలపై ప్రభుత్వం భారాలు వేస్తున్న విషయం తెలిసిందే. ఇక ఇప్పుడు నాణ్యమైన కరెంటు సంగతి దేవుడెరుగు గానీ, కొద్ది రోజులుగా పగలు రాత్రి తేడా లేకుండా గంటల తరబడి విద్యుత్ కోతలు విధిస్తున్నారు. ఇంటర్ పరీక్షలతో పాటు కీలకమైన పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. పరీక్షల సీజన్‌లో వారం రోజులుగా నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల పరిధిలో విద్యుత్ కోతలు తరచూ విధిస్తున్నారు. పగటి పూట సంగతి ఎలా ఉన్నా, రెండు రోజుల నుండి సాయంత్రం 5 గంటల నుండి, రాత్రి 9 గంటల వరకు, ఒక్కో రోజు రాత్రి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. మంగళవారం సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 9 గంటల వలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. వారం రోజుల నుండి ఎప్పుడు పడితే అప్పుడు కరెంటు పోవడం పరిపాటిగా మారింది. అదేమని సంబంధిత అధికారులను అడిగితే పైనే పోయింది. సమస్య ఇక్కడిది కాదని చెప్పటం పట్ల ఆ శాఖ అధికారులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పరీక్షలు రాసే విద్యార్థులు ఇబ్బందే...

ప్రస్తుతం పదో తరగతి పరీక్షలు ప్రారంభమై విద్యార్థులు చదువుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు ఎండ తీవ్రత ఉక్కపోతతో ప్రజలు అల్లాడుతున్నారు. గ్రామాల్లో కరెంటు ఎప్పుడు పడితే అప్పుడు తీయడం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. సాయంత్రం సమయంలో దోమల బెడద ఉక్కపోతతో పిల్లలు పెద్దలు అల్లాడుతున్నారు. పరిస్థితి గమనిస్తుంటే రానున్న రోజుల్లో కరెంటు కోతలు పెరిగి, బిల్లుల మోత పెరుతుందేమో అంటూ ప్రజలు పెదవి విరుస్తున్నారు.

పంచాయతీ అభివృద్ధికి పాటుపడితే నిందలా.. !

సర్పంచ్ మంజు భార్గవి ఆవేదన

ప్రజాశక్తి - మైలవరం :

మైలవరం సర్పంచిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి గ్రామ అభివృద్ధికి పాటుపడితే కొంతమంది వార్డు సభ్యులు తనపై బురద చల్లుతూ రచ్చ చేయడం పట్ల సర్పంచ్ గరికపాటి మంజు భార్గవి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం సాయంత్రం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత సోమవారం జరిగిన పాలకవర్గ సమావేశంలో గ్రామ అభివృద్ధి, ప్రణాళికలపై చర్చించామని, సభ్యులు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పినట్లు తెలిపారు. అదేరోజు మధ్యాహ్నం ఎంఎల్ఎ వసంత వెంకట కృష్ణ ప్రసాద్‌ను కలవాల్సి ఉండగా ఒకటిన్నరకు సమావేశం ముగించి సభ్యుల అనుమతితో కార్యాలయం నుండి వెళ్లినట్లు తెలిపారు. 12వ వార్డు సభ్యులు చిట్టిబాబు సమావేశం నుంచి తాను అర్థాంతరంగా వెళ్లిపోయినట్టు సామాజిక మాధ్యమాల ద్వారా అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వార్డు సభ్యుడు చిట్టిబాబు రియఎస్టేట్ వాళ్ల నుంచి 20 లక్షలు అడిగి తనకు ఇప్పించాల్సిందిగా అనేకసార్లు తన వద్దకు తీసుకువచ్చాడన్నారు. మైలవరంలో పేదలకు ఇచ్చిన, జగనన్న కాలనీ లేఔట్‌లో అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి ఆ పట్టాలను అమ్ముకున్నాడని ఆరోపించారు. పంచాయతీలో అవినీతి, అక్రమాలు జరిగితే వార్డు సభ్యునిగా ప్రశ్నించడంలో తప్పు లేదని, దానికి విరుద్ధంగా పంచాయతీ కార్యాలయంలో జరిగిన విషయాలను సామాజిక మాధ్యమాల ద్వారా రచ్చ చేయడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. గ్రామంలో చేసిన అభివద్ధి పనులు, సభ్యులందరి అనుమతితోనే జరిగాయన్నారు. పాలకవర్గం ఆమోదం కోసం పెట్టిన తీర్మానాలలో సంతకం పెట్టి ఇప్పుడు అవినీతి అక్రమాలు జరిగాయని విమర్శించటం హాస్యాస్పదమన్నారు. కొన్ని విషయాలలో అతనికి సహకరించకపోవడం వల్లనే తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లతో తాను సర్పంచ్ అయ్యానని, ఎస్సీ మహిళలనే చిన్న చూపుతో తనపై మోపుతున్న ఆరోపణలను ఇకనైనా మానుకోవాలన్నారు.

రైల్వే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ జనరల్ సెక్రటరీ డాక్టర్ మర్రి రాఘవయ్య పిలుపు మేరకు గుంటుపల్లి బ్రాంచి నాయకులు వ్యాగన్ వర్క్‌షాపు గేటు ఎదుట అపరిష్కృతంగా ఉన్న రైల్వే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం ధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి బ్రాంచి అధ్యక్షుడు పామర్తి శివ నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వర్క్‌షాపు బ్రాంచి కార్యదర్శి, డిప్యూటీ డివిజనల్ సెక్రటరీ గద్దా సురేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అపరిష్కృతంగా ఉన్న రైల్వే కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా, న్యాయమైన కోర్కెలను తీర్చకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. యుపిఎస్ పెన్షన్ విధానంలోని లోపాలను సరిచేసి అందరికీ ఓపిఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైల్వేల ప్రైవేటీకరణను ఆపాలని, రైల్వేలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు. రైల్వేలో ప్రస్తుతం ఉన్న పోస్టులను సరెండర్ చేసే ప్రక్రియను పూర్తిగా నిలిపివేయాలన్నారు. బోనస్‌పై సీలింగ్‌ను ఎత్తివేయాలని, వర్క్‌షాపు కార్మికులపై అధిక పని భారాన్ని తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. రైల్వే ప్రొటెక్షన్ యూనిట్లను ప్రైవేటీకరణ చేసే ఆలోచన విరమించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వర్కింగ్ చైర్మన్ దాసరి డేవిడ్ రాజు, కోశాధికారి పి.విమల్ సాయి, గూడవల్లి సుధాకర్, ఎస్.బోయాజ్, ఎం.డి.రబ్బాని, కె.ఎల్.నాయక్, ఆర్.ఎన్.మద్దయ్య, కె.శంకరరావు, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న రైల్వే కార్మికులు

సిమెంటు ఫ్యాక్టరీ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రలు నిర్వహించి ఆ సమస్యల పరిష్కారానికి ఉద్యమించడం జరుగుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని డివిఆర్ నగర్‌లో సిపిఎం కార్యాలయంలో బుధవారం మండల కమిటీ సమావేశం మండల కమిటీ నాయకులు షేక్ గౌస్‌మియా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలోని వేదాద్రి గ్రామ సమీపంలో గల హేమాద్రి సిమెంట్ ఫ్యాక్టరీలో తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలన్నారు. జగ్గయ్యపేట ప్రాంతంలో మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. తాము అధికారంలోకి వస్తే గ్రామాలలో లబ్ధిదారులకు 3 సెంట్లు ఇళ్ల స్థలాలు, పట్టణాలలో 2 సెంట్లు ఇళ్ల స్థలాలు ఇస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగానే నెరవేర్చాలని కోరారు. మున్సిపల్ కార్మికులకు ఆదివారం సెలవు ప్రకటించాలని, ఆప్కాస్‌ను రద్దు చేయటం తగదని అన్నారు. ప్రజా చైతన్య యాత్రలో వచ్చినటువంటి సమస్యలపై ఈనెల 22 నుండి 28 తేదీల మధ్యలో ధర్నాలు చేస్తామని, ప్రజలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల, పట్టణ కార్యదర్శి ఎస్.నాగమణి, మండల కమిటీ నాయకులు కోటా కృష్ణ, దంతాల నరేంద్ర, దంతాల రాజేశ్వరి, డి.భాస్కర్, జె.వెంకటరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎన్‌సిహెచ్.శ్రీనివాసరావు

స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : 2024 - 2025 ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఉత్తర్వులు అనుసరించి బిసి కార్పొరేషన్, ఒసి ఇబిసి, కమ్మ, రెడ్డి, ఆర్యవైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ, కాపు కార్పొరేషన్‌లకు సంబంధించి లబ్ధిదారులకు వివిధ పథకాల ద్వారా సబ్సిడీ మంజూరు చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానించినట్లు ఎంపిడిఒ టికెవి.రమణ తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసేందుకు ఈ నెల 22 వరకు అవకాశం ఉందని ఆయన తెలిపారు. వివరాలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

చలివేంద్రాలు ప్రారంభం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంచినీటి చలివేంద్రాన్ని లయన్ చార్టర్ అధ్యక్షులు కంచర్ల ముత్య ప్రసాద్ బుధవారం ప్రారంభించారు. 100 రోజులు పాటు కొనసాగించే ఈచలి వేంద్రానికి అవసరమయ్యే ఆర్థిక సహకారాన్ని నాళ్ళా కనకదుర్గాంబ జ్ఞాపకార్థంగా ఆమె కుమారుడు సాయిప్రసాద్ అందించేందుకు ముందుకు రావటం అభినందనీయమని ముత్య ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి డిపో అసిస్టెంట్ మేనేజర్ ఆశాజ్యోతి, లైన్స్‌క్లబ్ కార్యదర్శి నాగుబండి శ్యాంసుందరరావు, సభ్యులు అడుసుమిల్లి సుబ్రహ్మణ్యం, గంజా కృష్ణ మోహన్, నాగు బండి ప్రకాష్ రావు, కోరుకొండ గంగాధర్ రావు, జంగాల మురళీకృష్ణ, నాగుబండి రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **మైలవరం :** వేసవిలో వేల ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని స్థానిక ఎంఎల్ఎ కార్యాలయ ఇన్చార్జి నాగమల్లేశ్వరరావు అన్నారు. మైలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు లంక లితీష్ ఆధ్వర్యంలో దేవుని చెరువు, పూరగుట్టకు వెళ్లే ప్రవేశ మార్గం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాల్యవివాహాల పట్ల అవగాహన

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు మండలం ఆంజనేయపురం గ్రామంలో సర్పంచ్ మామిడి కుటుంబరావు ఆధ్వర్యంలో చైల్డ్ వెల్ఫేర్ అండ్ ప్రొటెక్షన్ కమిటీని మంగళవారం ఏర్పాటు చేశారు. గ్రామాల్లో బాల్యవివాహాల నియంత్రణలో భాగంగా తల్లి దండ్రులకు కౌన్సిలింగ్ చేసి బాలికలను చదువుకునేలా ప్రోత్సహించటమే ఈకమిటీ ముఖ్య ఉద్దేశమని కుటుంబరావు చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త లలిత, పంచాయితీ కార్యదర్శి తేనె నరేంద్ర, ఎంపిటిసి మామిడి కోటేశ్వరి, వార్డు సభ్యులు ఇడుపుల పాటి రాంబాబు, వెల్ఫేర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, శ్రీలత, ఆరోగ్య కార్యకర్త రామకృష్ణమ్మ, దివ్య, ఆశా కార్యకర్త వజ్రమ్మ డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

హుండీల లెక్కింపు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం, మల్లేశ్వర మహామండపం 6వ అంతస్తులో బుధవారం నిర్వహించిన యాత్రికులు సమర్పించిన కానుకలు, మొక్కుబడుల హుండీ లెక్కింపు సందర్భంగా 15 రోజులకు గానూ రూ.2,65,88,961లు నగదు రూపంలో, 500 గ్రాముల బంగారం, 4 కేజీల 358 గ్రాముల వెండి రూపంలో లభించాయి. ఆలయ కార్యనిర్వహణాధికారి కె.రామచంద్ర మోహన్, ఉప కార్యనిర్వహణాధికారి ఎం.రత్నరాజు హుండీల లెక్కింపు కార్యక్రమం పర్యవేక్షించారు. దేవదాయ శాఖ సిబ్బంది, వన్‌టౌన్ పోలీసులు, ఎస్‌పిఎఫ్ పోలీసులు హుండీల కార్యక్రమంలో పాల్గొన్నారు.

చేనేతకు బడ్జెట్లో నిధులు కేటాయించాలి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం బుధవారం పెడన పట్టణంలోని గుంటు నాగభూషణం ఇంటి వద్ద వాసా గంగాధరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి గోరు రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా చేనేతకు నిధులు కేటాయిస్తామని, సహకార సంఘాలను బలోపేతం చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. చేనేత కుటుంబాలకు 200 యూనిట్లు ఉచిత కరెంటు ఇస్తామని చెప్పిందన్నారు. నేడు చేనేత రంగానికి బడ్జెట్ తగ్గించడాన్ని ఖండిస్తున్నామన్నారు. నేతన్న నేస్తాన్ని పునరుద్ధరించి అర్హులైన చేనేత కార్మికులందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పంచల రామనరసింహారావు, పొన్న సత్యనారాయణ, గుంటు నాగభూషణం, ఉట్ల పేర్లింగం, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

అపరాల కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-కంకిపాడు: అపరాల కొనుగోలు కేంద్రాన్ని ఎంఎల్ఎ బోడే ప్రసాద్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరాలు పండించిన రైతుకి బయట మార్కెట్లో గిట్టుబాటు ధర లేనందు వల్ల ప్రభుత్వమే మార్కెట్ యార్డ్ ద్వారా గిట్టుబాటు ధర కల్పించడానికి మినుములు 7400, పెసలు రూ.8 వేలుగా నిర్ణయించినట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఉన్న రైతులు మార్కెట్ యార్డ్ కల్పిస్తున్న సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ పులి కామేశ్వరరావు, డిఎం మార్కుఫెడ్ మురళి కిషోర్, మండల వ్యవసాయ ఆఫీసర్ పి మాధురి కిరణ్, కంకిపాడు మార్కెట్ యార్డ్ సెక్రటరీ పి అప్పారావు పాల్గొన్నారు.

పంట కాల్వ పూడికతీత పనులు ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ: దివిసీమలోని 16 పంట కాలవల పూడిక తీత పనులను ప్రారంభించారు. మండలి బుద్ధప్రసాద్ కృషితో ఎస్‌డిఎంఎఫ్ నిధులు రూ.39.90 లక్షలతో ఈ పనులను బుధవారం అశ్వరావుపాలెం ఒకటో నెంబర్ ఛానల్ వద్ద నుంచి ప్రారంభించారు. అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు మండలాల్లోని 16 కాలువల పూడికతీత పనులకు స్టేట్ డిజాస్టర్ మిటిగేషన్ ఫండ్ నిధులు మంజూరయ్యాయి. ఇరిగేషన్ శాఖ పులిగడ్డ వెంకటేశ్వరరావు, ఏఈ పొన్నూరు రవితేజ పర్యవేక్షణలో పనులు వేగవంతంగా నిర్వహిస్తున్నారు. ఈ పనులను బుధవారం అశ్వరావు పాలెం నీటి సంఘాల అధ్యక్షులు దాసినేని శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు రేపల్లె వెంకటేశ్వరరావు రైతులతో కలిసి పరిశీలించారు.

పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం : సిఐటియు

మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి-గన్నవరం: కార్మికులు పోరాడితేనే సమస్యలు పరిష్కారమవుతాయని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు అన్నారు. గన్నవరం మండలం ముస్తాబాద్ పరిధిలోని రిలైన్స్ కంపెనీ వద్ద పెండింగ్ వేతనాల కోసం కార్మికులు చేపట్టిన రిలే నిరసన దీక్షల శిబిరాన్ని ఆయన బుధవారం సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ వేతనాల కోసం కార్మికులంతా ఐక్యంగా నిలబడి పోరాటం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్మికుల న్యాయమైన పోరాటానికి సిఐటియు పూర్తి అండదండలు ఇస్తుందన్నారు. ఏదైనా కంపెనీ మూసివేయాలంటే అందులో పని చేస్తున్న కార్మికులకు జీతానికి అదనంగా 50 శాతం చెల్లించాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా పిఎఫ్, గ్రాడ్యుటి ఫైనల్ చేసి ఇవ్వాలన్నారు. అయితే రిలయన్స్ కంపెనీలో ఆ పనులు చేయకుండా ఏకపక్షంగా కంపెనీని మూసేస్తామని యాజమాన్యం చెప్పడం దారుణమన్నారు. అదేమని కార్మికులు ప్రశ్నిస్తే గొంతు నొక్కేయాలని చూడటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులంతా ఐక్యంగా ఉండి యజమాన్యాన్ని నిలదీయడం ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నరసింహారావు, బేతా శ్రీనివాసరావు, కళ్లం వెంకటేశ్వరరావు, రాంబాబు, దాసిబాబు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు: ప్రభుత్వం ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులను ప్రకటించినా రవీంద్రభారతి, విశ్వశాంతి, లిటిల్ ఫ్లవర్, శ్రీనివాసా, విజయాసాయి, ఉయ్యూరు పబ్లిక్ స్కూల్ పాఠశాలలు నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా నడుపుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యురాలు ఫణి పూజిత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు సైతం చోద్యం చూస్తున్నారని, కార్పొరేట్ పాఠశాలలకు అండగా నిలుస్తున్నారని, ప్రభుత్వ నిబంధనలు పాటించని పాఠశాలలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

కత్తిసాము పోటీలకు స్ఫూర్తి ఎంపిక

ప్రజాశక్తి-గన్నవరం: ఈ నెల 28 వ తేదీ నుండి 31 వరకు ఒరిస్సా రాష్ట్రం భువనేశ్వర్‌లో జరగబోయే జాతీయ స్థాయి దివ్యాంగుల కత్తిసాము (ఫెన్సింగ్) పోటీలకు గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల ప్లస్‌లో ప్రథమ సంవత్సరం బైపిసి పూర్తి చేసిన చిట్టిపోతుల స్ఫూర్తి ఎంపికైనట్లు వ్యాయామ విద్య సహాయకులు ధనియాల నాగరాజు బుధవారం తెలిపారు. నంద్యాలలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో స్ఫూర్తి పసిడి పతకం కైవసం చేసుకున్నట్లు తెలిపారు. ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి కత్తి సాము పోటీలకు ఎంపికైనందుకు స్ఫూర్తిని, ఉత్తమ శిక్షణ ఇచ్చి ప్రోత్సాహిస్తున్న ధనియాల నాగరాజును గుడివాడ ఉప విద్యాశాఖధికారి కొండా రవికుమార్, ప్రిన్సిపాల్ గొట్టం వెంకటరవిబాబు, గన్నవరం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కిషోర్ అభినందించారు.

यूनियन बैंक ऑफ इंडिया **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

भारत सरकार का उपक्रम (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

బెంజ్ సర్కిల్ శాఖ, సితారా టవర్స్, యన్.సి.బి.యన్ కాలని, బెంజ్ సర్కిల్, విజయవాడ-10, ఫోన్ : 93267 16091 మెయిల్ : ubin0816094@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియజేస్తూ ప్రకటన (30 రోజుల నోటీస్)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)

ఋణగ్రహీతలు మరియు స్థిరాస్తి వివరములు

ఋణగ్రహీత(లు) మరియు తనఖాదారు/హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) శ్రీమతి పెద్దిరెడ్డి విజయలక్ష్మి, భర్త: పెద్దిరెడ్డి శ్రీరామి రెడ్డి, **2) శ్రీ పెద్దిరెడ్డి శ్రీరామి రెడ్డి,** తండ్రి: పెద్దిరెడ్డి లక్ష్మారెడ్డి, డి.నెం. 3-108-1, ఫ్లాట్ నెం.504, మల్లెముడి వారి వీధి, పిన్నమనేని హైట్స్, రామవరపాడు, విజయవాడ, కృష్ణా జిల్లా-521107. **3) శ్రీమతి పెద్దిరెడ్డి విజయలక్ష్మి,** భర్త: పెద్దిరెడ్డి శ్రీరామిరెడ్డి, **4) శ్రీ పెద్దిరెడ్డి శ్రీరామి రెడ్డి,** తండ్రి: పెద్దిరెడ్డి లక్ష్మారెడ్డి, డి.నెం. 52-1/11-1ఏ, వెటర్నరీ కాలనీ, గుణదల, విజయవాడ-520008.

స్థిరాస్తి వివరములు: షెడ్యూల్-ఎ: కృష్ణాజిల్లా, విజయవాడ రూరల్, గుణదల సబ్ రిజిస్ట్రరి, రామవరప్పాడు గ్రామం, డోర్.నెం.2-79 దగ్గరి, ఆర్.యస్.నెం.127/3లో మొత్తం 1512.22 చ.గ.లలో 30 చ.గ.లలో గల అవిభాజ్యపు మరియు అనిశ్చితపు వాటా. దీనికి హద్దులు **తూర్పు:** రోడ్డు, **దక్షిణం:** కల్లెపల్లి బాపిరాజు గారి ద్వారా అమ్మిన ఆస్థి, **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** వీరమాచినేని రంగారావు గారి ద్వారా ఇతరులకు అమ్మిన ఆస్థి. **షెడ్యూల్-బి:** పిన్నమనేని హైట్స్, నాల్గవ అంతస్తులో 990 చ.అ.ల ప్లింత్ ఏరియా, 90 చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియా మరియు అన్ని సులభ హక్కులతో ఫ్లాట్ నెం.504 ఈ దిగువ హద్దులలో డీడ్ నెం. 6237/2011 ది.28-10-2011 శ్రీమతి పెద్దిరెడ్డి విజయలక్ష్మి గారికి చెందిన స్థలం. దీనికి హద్దులు **తూర్పు:** కారిడార్, **దక్షిణం:** ఓపెన్ టూ స్కై, **పడమర:** కారిడార్, **ఉత్తరం:** ఓపెన్ టూ స్కై.

విషయం: సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002లో కింద శ్రీమతి పెద్దిరెడ్డి విజయలక్ష్మి, బ్యాంక్‌కి చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించనందున తన ఆస్తి అమ్మకమునకు పెట్టియున్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బెంజ్ సర్కిల్ శాఖ, సితారా టవర్స్, యన్.సి.బి.యన్ కాలని, విజయవాడ-10 సెక్యూర్డ్ క్రెడిటార్, ఫైనాన్షియల్ అసెట్ సెక్యూటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ సెక్షన్ 13(2) కింద **12-12-2024** నాటి డిమాండ్ నోటీసు మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 అమలు చేయడం జరిగింది. అందులో నిర్దేశించిన గడువులోగా బకాయిలను చెల్లించమని మీకు కోరడం జరిగినది.

ది.19-02-2025న సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్ 2002లోని 6/8 నిబంధనతో చదివిన చట్టంలోని సెక్షన్ 13(4) కింద మీరు నిర్దేశించిన వ్యవధిలో విక్రయ నోటీసును పాటించడంలో విఫలమైనందున, అధీకృత అధికారి సురక్షిత ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు.

సురక్షితమైన ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా, మీరు బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించలేదు. అందుకని, ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజుల తర్వాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా పబ్లిక్ ఇ-వేలం నిర్వహించడం ద్వారా దిగువ పేర్కొన్న ఆస్తిని విక్రయించాల్సిన అవసరం ఏర్పడింది. ఇ-వేలం తేదీ మరియు సమయంతో పాటు ఆస్తి యొక్క రిజర్వ్ ధర మరియు సర్వీస్ ప్రొవైడర్ యొక్క వివరాలు, ఇ-వేలం నిర్వహించబడేవి, మీకు విడిగా తెలియజేయబడతాయి.

కాబట్టి, మీరు బ్యాంక్‌కి చెల్లించాల్సిన మొత్తంతో పాటు తదుపరి వడ్డీలు, ఖర్చులు, ఛార్జీలు మరియు సేల్ నోటీసును ప్రచురించే తేదీకి ముందు బ్యాంక్ చెల్లించిన ఖర్చులను చెల్లిస్తే, ఆస్తి అమ్మకంపై తదుపరి చర్య తీసుకోబడదు మరియు చట్టంలోని సెక్షన్.13(8)లో మీరు మీ ఆస్తిని రీడీమ్ చేసుకోవచ్చు.

తేది : **17-03-2025**
ప్రదేశం : **విజయవాడ**

సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

గ్రామపంచాయతీ కార్యాలయం, ఎదురుమొండి

నాగాయలంక మండలం, కృష్ణాజిల్లా.

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. నిల్/2025 **తేది : 18-3-2025**

కృష్ణాజిల్లా, నాగాయలంక మండలం, ఎదురుమొండి గ్రామపంచాయతీ కార్యాలయంనకు 2025-26 సం॥నకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింద పనులు చేయుటకుగాను ది. 22-03-2025వ తేదీ మధ్యాహ్నం 02.30 గం.లకు గ్రామపంచాయతీ కార్యాలయంలో సీలువేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు మరలా అదేరోజు మధ్యాహ్నం 03.30 గం.లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయములు కార్యాలయం పనివేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనిపేరు	కాలపరిమితి	ధరావత్తు
1.	పారిశుధ్య పని మరియు ఆఫీసు పనుల నిర్వహణ	01-04-2025 నుండి 31-03-2026 వరకు	రూ.1,000/- లేదా హామీపత్రం
2.	వీధి దీపములు రిపేరు పనులు నిర్వహణ	- డిటో-	- డిటో-

గమనిక : 1) గతంలో గ్రామపంచాయతీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును.
3) టెండర్లు నిర్వహించుటకు లేదా రద్దు చేయుటకు గ్రామపంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు.
4) పైన తెలిపిన పనులు కాకుండా పంచాయతీకి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

సం॥ కన్నా సుధాకీర్తన
సర్పంచ్
గ్రామపంచాయతీ,ఎదురుమొండి

సం॥ కె.ఆదిశేషు
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, ఎదురుమొండి

గ్రామపంచాయతీ కార్యాలయం, ఏటిమొగ

నాగాయలంక మండలం, కృష్ణాజిల్లా.

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. నిల్/2025 **తేది : 18-3-2025**

కృష్ణాజిల్లా, నాగాయలంక మండలం, ఏటిమొగ గ్రామపంచాయతీ కార్యాలయంనకు 2025-26 సం॥నకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింద పనులు చేయుటకుగాను ది. 22-03-2025వ తేదీ ఉదయం 10.30 గం.లకు గ్రామపంచాయతీ కార్యాలయంలో సీలువేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు మరలా అదేరోజు మధ్యాహ్నం 12.30 గం.లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయములు కార్యాలయం పనివేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనిపేరు	కాలపరిమితి	ధరావత్తు
1.	ట్యాంక్ ఆపరేటర్ పనుల నిర్వహణ పనిచేయుటకు ఒక వ్యక్తి	01-04-2025 నుండి 31-03-2026 వరకు	రూ.1,000/- లేదా హామీపత్రం
2.	వీధి దీపములు రిపేరు పనులు నిర్వహణ	-డిటో-	-డిటో-

గమనిక : 1) గతంలో గ్రామపంచాయతీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును.
3) టెండర్లు నిర్వహించుటకు లేదా రద్దు చేయుటకు గ్రామపంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు.
4) పైన తెలిపిన పనులు కాకుండా పంచాయతీకి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

సం॥ నాయుడు ఉమాదేవి
సర్పంచ్
గ్రామపంచాయతీ, ఏటిమొగ

సం॥ కె.ఆదిశేషు
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, ఏటిమొగ

గ్రామపంచాయతీ కార్యాలయం, గుల్లలమోద

నాగాయలంక మండలం, కృష్ణాజిల్లా.

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. నిల్/2025 **తేది : 18-3-2025**

కృష్ణాజిల్లా, నాగాయలంక మండలం, గుల్లలమోద గ్రామపంచాయతీ కార్యాలయంనకు 2025-26 సం॥నకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింద పనులు చేయుటకుగాను ది. 22-03-2025వ తేదీ ఉదయం 10.30 గం.లకు గ్రామపంచాయతీ కార్యాలయంలో సీలువేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు మరలా అదేరోజు మధ్యాహ్నం 12.30 గం.లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయములు కార్యాలయం పనివేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనిపేరు	కాలపరిమితి	ధరావత్తు
1.	పారిశుధ్య పని మరియు ఆఫీసు పనుల నిర్వహణ	01-04-2025 నుండి 31-03-2026 వరకు	రూ.1,000/- లేదా హామీపత్రం

గమనిక : 1) గతంలో గ్రామపంచాయతీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును.
3) టెండర్లు నిర్వహించుటకు లేదా రద్దు చేయుటకు గ్రామపంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు.
4) పైన తెలిపిన పనులు కాకుండా పంచాయతీకి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

సం॥ మేడా బసవమ్మ
సర్పంచ్
గ్రామపంచాయతీ, గుల్లలమోద

సం॥ వి.రామకృష్ణరాజు
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, గుల్లలమోద

గ్రామపంచాయతీ కార్యాలయం, పెదకమ్మవారిపాలెం

నాగాయలంక మండలం, కృష్ణాజిల్లా.

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. నిల్/2025 **తేది : 18-3-2025**

కృష్ణాజిల్లా, నాగాయలంక మండలం, పెదకమ్మవారిపాలెం గ్రామపంచాయతీ కార్యాలయంనకు 2025-26 సం॥నకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింద పనులు చేయుటకుగాను ది. 22-03-2025వ తేదీ ఉదయం 11.30 గం.లకు గ్రామపంచాయతీ కార్యాలయంలో సీలువేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు మరలా అదేరోజు మధ్యాహ్నం 01.30 గం.లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయములు కార్యాలయం పనివేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనిపేరు	కాలపరిమితి	ధరావత్తు
1.	పారిశుధ్య పని మరియు ఆఫీసు పనుల నిర్వహణ	01-04-2025 నుండి 31-03-2026 వరకు	రూ.1,000/- లేదా హామీపత్రం

గమనిక : 1) గతంలో గ్రామపంచాయతీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును.
3) టెండర్లు నిర్వహించుటకు లేదా రద్దు చేయుటకు గ్రామపంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు.
4) పైన తెలిపిన పనులు కాకుండా పంచాయతీకి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

సం॥ తలశిల అర్జునరావు
సర్పంచ్
గ్రామపంచాయతీ, పెదకమ్మవారిపాలెం

సం॥ వి.వి.వి.నారాయణ
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, పెదకమ్మవారిపాలెం

పలు కార్యక్రమాల్లో కలెక్టర్ లక్ష్మీశ

చందర్లపాడు మండలంలో పొలంపిలుస్తోంది, రీ సర్వే, టెన్త్ పరీక్షా కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి - చందర్లపాడు : రైతులు ఎప్పుడూ ఒకే పంట కాకుండా లాభదాయక పంటలకు ప్రాధాన్యమివ్వాలని.. పంట మార్పిడి విధానాన్ని కూడా అనుసరించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. బుధవారం కలెక్టర్ మండలంలోని తుర్లపాడు గ్రామంలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులు ప్రస్తుతం సాగు చేస్తున్న పంటలు, తర్వాత వేసే పంటల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం మొక్కజొన్న వేశామని.. తర్వాత మిరప వేస్తామని కొందరు రైతులు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పాలీ హౌస్ వంటి వాటి ప్రయోజనాలను తెలుసుకొని..తక్కువ పెట్టుబడితో అధిక లాభాలను ఆర్జించే సాగు విధానాలను అవలంబించాలని, ఇందుకు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు గ్రామంలో మరో రెండుమూడు యూనిట్లు మంజూరయ్యేలా చొరవ చూపాలని, రైతులకూ అవగాహన కల్పించాలని కలెక్టర్.. పశు సంవర్ధక అధికారులకు సూచించారు. పశువుల టీకాల కార్యక్రమం అమలుపైనా కలెక్టర్ లక్ష్మీశ చర్చించారు.

జిల్లాలో సమగ్ర భూ సర్వేలో పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామని.. అత్యంత జవాబుదారీతనంతో భూ లెక్కలను పక్కాగా తేల్చేందుకే రీసర్వే నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ లక్ష్మీశ బుధవారం చందర్లపాడు మండలం, ఉస్తేపల్లి గ్రామ పరిధిలో జరుగుతున్న గ్రామ సరిహద్దుల నిర్ధారణ, రెండోదశ రీసర్వే డేటా సేకరణ కార్యకలాపాలను తనిఖీ చేశారు. రైతులతో ముచ్చటించి రీసర్వేతో భవిష్యత్తులో చేకూరే ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రతి మండలంలో ఎంపిక చేసిన గ్రామంలో రీసర్వే కార్యకలాపాలు ప్రస్తుతం చురుగ్గా సాగుతున్నాయని.. క్షేత్రస్థాయిలో సర్వే, రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ రీసర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫీల్డ్ గ్రౌండ్ ట్రూతింగ్ పనులతో సహా ప్రతి విషయంలోనూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించినట్లు వెల్లడించారు. రైతులకు ఏవైనా అనుమానాలు ఉంటే వెంటనే నివృత్తి చేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా కచ్చితమైన రికార్డుల రూపకల్పనకు కృషిచేస్తున్నామన్నారు.

ఉపాధి హామీ ఊతంతో చిన్న సన్నకార రైతులకు నూరు శాతం సబ్సిడి క్రింద ఉద్యాన పంటలను చేపట్టి ఆర్థిక పరిపుష్టి కల్పిస్తున్నామని జిల్లాలో ఈ ఏడాది సుమారు 1300 ఎకరాలలో పండ్లు, పూలు, మునగ తోటల పెంపకాన్ని చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ తెలిపారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం ద్వారా జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామ సమీపంలో చేపట్టిన డ్రాగన్ ఫ్రూట్, నిమ్మ, తోటలను బుధవారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పరిశీలించి రైతులతో ముఖాముఖి చర్చించారు. ఈ సందర్భంగా డ్రాగన్ ఫ్రూట్ సాగును చేపట్టిన కోనంగి భారతి, నిమ్మసాగును చేపట్టిన కోనంగి తిరుపతమ్మ మాట్లాడుతూ తాము బలహీన వర్గానికి చెందిన రైతునని జాతీయ ఉపాధి హామి పథకం ద్వారా అర ఎకరంలో డ్రాగన్ ఫ్రూట్ రెండు ఎకరాలలో నిమ్మ తోట సాగును ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక అధికారి డా. ఎం.హనుమంతరావు, మండల వ్యవసాయ అధికారి జి.రమేష్, ఉద్యాన అధికారి నీలిమ, స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు.

చందర్లపాడులో పంటలను పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

పదో తరగతి పరీక్షా కేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ బుధవారం చందర్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘట నలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో సమర్థవం తంగా పదో తరగతి పరీక్షల నిర్వహణకు, విద్యార్థు లకు ఇబ్బంది లేకుండా చేసిన ఏర్పాట్లను పరిశీలిం చారు. వేసవి ఉష్ణోగ్రతలు నేపథ్యంలో తాగునీటికి, విద్యుత్ సరఫరాకు ఇబ్బంది లేకుండా తీసుకున్న చర్యలతో పాటు వైద్య శిబిరాన్ని పరిశీలించారు. పరీక్ష కేంద్రం గదుల్లో ఏర్పాటుచేసిన ఏర్పాట్లను కూడా పరిశీలించారు.

అంతర్ కళాశాలల పోటీల్లో మైలవరం డిగ్రీ కళాశాలకు రజతం

ప్రజాశక్తి - మైలవరం : అంతర్ కళాశాలల బాలికల బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ కళాశాల క్రీడాకారిణులకు రజత పథకం వచ్చినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఇల్లా రవి, ఫిజికల్ డైరెక్టర్ మేజర్ మన్నే స్వామిలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత రెండు రోజులుగా విజయవాడ సిద్ధార్థ మహిళా కళాశాలలో అంతర్ కళాశాలల బాలికల బాల్ బ్యాడ్మింటన్ పోటీలు జరిగాయన్నారు. భువనేశ్వరి, సమీరా, సంధ్యారాణి, రమకుమారి, సీత, హరిత ప్రతిభ కనబరిచి రజత పథకం సాధించారన్నారు. రజత పథకం సాధించిన విద్యార్థినిలను అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

23న స్కాట్ స్పైన్ స్కూల్లో రాష్ట్ర స్థాయి చెస్ పోటీలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఈ నెల 23న కానూరులోని స్కాట్ స్పైన్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో రెండో రాష్ట్ర స్థాయి చెస్ టోర్నమెంట్ జరుగుతుందని టోర్నమెంట్ డైరెక్టర్ రేణుక తెలిపారు. బుధవారం ఉదయం స్కూల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో కృష్ణా, ఎన్‌టీఆర్, ఏలూరు, గుంటూరు, ప్రకాశం, జిల్లాల నుండి క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. టోర్నమెంట్లో మొదటి 20 మందికి నగదు బహుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతి ఏజ్ గ్రూప్‌లో మొదటి మూడు స్థానాలు సాధించిన వారికి ప్రత్యేక బహుమతులు, నగదు బహుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు. పోటీలో పాల్గొనేవారు శుక్రవారం సాయంత్రంలోగా తమ పేర్లను ఎపి చెస్ వెబ్ సైట్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు.

వార్షికోత్సవ వేడుకలు ప్రారంభిస్తున్న అనురాధ

వసుంధర డైమండ్స్ షోరూమ్ వార్షికోత్సవం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : వసుంధర డైమండ్ రూఫ్ విజయవాడ షోరూం పదో వార్షికోత్సవం వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఎం.జీ.రోడ్డులోని షోరూంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ గద్దె అనురాధ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ వసుంధర డైమండ్ షోరూం ఆధ్వర్యంలో మహిళలకు చక్కని ఆభరణాలను అందించడంతో పాటు సేవా కార్యక్రమాలు కూడా చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా నగరంలోని విజయ మేరీ బ్లైండ్ స్కూల్, కేర్ అండ్ షేర్ చారిటబుల్ స్కూల్‌కి రూ.15 లక్షల చెక్కును గద్దె అనురాధ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా షోరూం హెడ్ అట్లూరి మేఘన మాట్లాడుతూ వార్షికోత్సవం సందర్భంగా 19, 20 తేదీల్లో ఆభరణాల ప్రదర్శన, కంచి పట్టు చీరల ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నగర ప్రముఖులు పాల్గొన్నారు.

కుక్క దాడిలో చిన్నారికి గాయాలు

ప్రజాశక్తి - వత్సవాయి : పెనుగంచిప్రోలు పట్టణంలో రెండు సంవత్సరాల చిన్నారిపై కుక్క దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. స్థానికులు గమనించి కుక్కలను తరిమేశారు. అప్పటికే చిన్నారికి తీవ్రగాయాలయ్యాయి. అనంతరం బుధవారం కుటుంబీకులు స్థానిక ప్రభుత్వాస్పత్రికి చిన్నారిని తీసుకెళ్లగా అత్యవసర వైద్యం కోసం జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

సమాజానికి యువ ఇంజినీర్లు మార్గదర్శకంగా నిలవాలి

సమగ్ర శిక్షా ఏఎస్పీడీ ప్రసన్నకుమార్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఇంజినీరింగ్ విద్యార్థులు అటల్ టింకరింగ్ లాబ్స్ ఉపయోగించుకోవాలని, ప్రయోగాలు నిర్వహించాలని, శాస్త్రాన్ని లోతుగా అర్థం చేసుకోవాలని సమగ్ర శిక్షా ఎఎస్‌పిడి ఎం.ఆర్.ప్రసన్నకుమార్ అన్నారు. బుధవారం విజయవాడలోని పీవీపీ సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో పాఠశాల విద్యా శాఖ, సమగ్ర శిక్షా ఆంధ్ర ప్రదేశ్ వారి సహకారంతో టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ పంచుకోవడం, ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు సత్కార కార్యక్రమం నిర్వహించారు. సమావేశంలో మెంటార్‌షిప్ వ్యవస్థను బలోపేతం చేయడం, విద్యలో ఆవిష్కరణలకు ప్రోత్సాహం అందించడం, ఇంజనీరింగ్ విద్యార్థులు, యువ విద్యార్థులను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర వహించడం వంటి అంశాలపై అతిథులు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎం.ఆర్.ప్రసన్నకుమార్ మాట్లాడుతూ "ఇంజనీరింగ్ విద్యార్థులు మెంటార్ షిప్ అవకాశం కేవలం అకడమిక్ క్రెడిట్‌గా కాకుండా, యువ విద్యార్థులను సరైన దారిలో నడిపించే బాధ్యతగా చూడాలన్నారు. సునీతా విలియమ్స్ ఉదాహరణగా పేర్కొంటూ, "ఆమె తొమ్మిది నెలలు సరైన జ్ఞానం, ప్రిపరేషన్, కఠినమైన అభ్యాసం ఉండబట్టే ఉండగలిగారని అన్నారు. డా. ఇలంగోవన్ కరియప్పన్ (అసిస్టెంట్ ఇన్నోవేషన్ డైరెక్టర్, ఇన్నోవేషన్ సెల్, కేంద్ర మంత్రిత్వశాఖ) వర్చువల్ గా విద్యా ఆవిష్కరణల ప్రోత్సాహంపై మాట్లాడుతూ ఇన్నోవేషన్ కౌన్సిల్స్, మేక్ ఏ థాన్‌లు, అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు, టీచర్ ట్రైనింగ్ వంటి పలు ప్రభుత్వ కార్యక్రమాలు విద్యార్థులకు ఆవిష్కరణల దిశగా మార్గదర్శనం చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో భాగంగా 31 ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాళ్లతో (టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్) ఒప్పందం కుదుర్చుకున్నారు. మెంటార్‌షిప్ ప్రోగ్రామ్‌లో విశేషంగా పాల్గొన్న ఇంజనీరింగ్ విద్యార్థులు, ఫ్యాకల్టీ మెంటార్లకు సర్టిఫికేట్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెలాలెం బి టఫెస్సె, కె. శివాజీ బాబు పీవీపీ సిద్ధార్థ ఐటీ ప్రిన్సిపాల్, శేషగిరి మధుసూధన్, శిఖా రాణా, కిషోర్ గైక్వాడ్ (మేనేజర్, విగ్యాన్ ఆశ్రమ్), టి. సుదర్శన్ కన్సల్టెంట్)పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం

ప్రేక్షకులకు కృతజ్ఞత కోసమే 'కోర్టు' విజయోత్సవం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలో కోర్టు చిత్ర బందం సందడి చేసింది. కోర్టు చిత్రాన్ని విజయవంతం చేసిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు చెప్పేందుకు విజయయాత్ర చేపట్టామని, ప్రతి థియేటర్లో ప్రేక్షకుల నుంచి వస్తున్న స్పందన సంతోషాన్ని కలిగిస్తుందని చిత్ర నటుడు శివాజీ తెలిపారు. యువత కోర్టు చిత్రాన్ని ఇష్టపడుతుందని, ప్రతి ఒక్కరు కుటుంబ సమేతంగా చూడవలసిన కథా చిత్రమని అన్నారు. కోర్టు చిత్రం విజయోత్సవంలో భాగంగా నగరంలోని ప్రముఖ హోటల్లో ఆ చిత్ర బృందం సందడి చేసింది. ఈ సందర్భంగా నటుడు శివాజీ మాట్లాడుతూ 13 ఏళ్ల తర్వాత వెండి తెరపై రీ ఎంట్రీ ఇచ్చానని, మంగపతి క్యారెక్టర్ ప్రేక్షకుల మనసులో ఎప్పటికీ నిలిచి ఉంటుందని అన్నారు. పోక్సో యాక్ట్ గురించి, మైనర్లు ప్రేమించుకుంటే ఏమవుతుందనే కథపై ఈ చిత్రం ఉంటుందన్నారు. ప్రొడ్యూసర్ నాని ఈ చిత్రాన్ని తీయడం, ఈ చిత్రంలో నటించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం నటుడు ప్రియదర్శి మాట్లాడుతూ నాచురల్ స్టార్ నాని ప్రొడక్షన్‌లో వాల్‌పోస్టర్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని తెరపైకి ఎక్కించారని, ఈ చిత్రంలో అవకాశం రావడం తనకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. పోక్సోయాక్ట్ గురించి ఈ చిత్రంలో చాలా బాగా చూపించారని, విదేశాల్లో సైతం సినిమా బ్లాక్ బస్టర్ అయిందని అన్నారు. అనంతరం దర్శకుడు రామ్ జగదీష్ మాట్లాడుతూ ఈ చిత్రం తీసే ముందు ఎంతోమంది న్యాయవాదులను కలిశానని, ఫోక్సోకి సంబంధించిన కేసులను స్టడీ చేశానని, రియాల్టీకి దగ్గరగా ఈ చిత్రాన్ని నిర్మించామని చెప్పారు. అనంతరం హీరో రోషన్, హీరోయిన్ శ్రీదేవి మాట్లాడుతూ కోర్టు ప్రతి థియేటర్లో ప్రేక్షకుల నుంచి వస్తున్న స్పందన సంతోషాన్ని కలిగిస్తుందన్నారు.

నగరంలో చిత్ర యూనిట్ సందడి

అమెజాన్ ఆఫర్లు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అమేజాన్ ఫ్యాషన్ తమ నెక్స్ట్ జెన్ స్టోర్ కోసం ప్రత్యేక ఆఫర్లు అందిస్తున్నట్లు సంస్థ ప్రతినిధి ఎం. త్రివేది ఒక ప్రకటనలో తెలిపారు. అభివద్ధి చెందుతున్న ఫ్యాషన్ వినియోగాన్ని ప్రదర్శించే పరివర్తనాపరమైన వద్ధి నమూనాలను ప్రతి ఒక్కరికీ తెలియచేస్తున్నమని అన్నారు. . జెన్ జెడ్ కోసం మొదటి ప్రత్యేకమైన డిజిటల్ ఫ్యాషన్‌గా 2023లో ప్రారంభించబడిన ఈ వినూత్నమైన స్టోర్ ఫ్రంట్ జెన్ జెడ్, కస్టమర్లలో మూడుంతల పెంపుదలకు ప్రేంకంగా నిలిచింది అని అన్నారు.టైర్ - 2 పట్టణాలనుండి గణనీయమైన 4 రెట్ల పెరుగుదలను సూచించిందని తెలిపారు.

21న బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ సదస్సు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విజయవాడలోని పి.బి.సిద్ధార్థ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాల బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ఈ నెల 21-22 తేదీల్లో జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు సెమినార్ డైరెక్టర్, డీన్ ఆచార్య రాజేష్ సి.జంపాల, సెమినార్ చైర్మన్, కళాశాల ప్రిన్సిపాల్ డా. మేకా రమేష్ తెలిపారు. ఈ సదస్సులో సుస్థిర భవిష్యత్తును నిర్దేశించే పర్యావరణ, సామాజిక, పాలనా కారకాలు అంశంపై బ్రహ్మయ్య అండ్ కో చార్టర్డ్ అకౌంటెంట్స్ మేనేజింగ్ పార్టనర్, చార్టర్డ్ అకౌంటెంట్ పర్వతనేని సంతోష్ కుమార్ కీలకోపన్యాసం చేస్తారు. ఈ సదస్సులో ప్రధానవక్తలుగా ముంబయికి చెందిన ఐఎస్ఎస్ స్టాక్స్ ఉపాధ్యక్షులు డాక్టర్ వి.హరీష్ శ్రీవాస్తవ, ఎంఎస్‌సిఐ (ముంబయి) సీనియర్ అసోసియేట్ డాక్టర్ టి.శ్రీశశిజ్యోత్స్న, కెసిపి గ్రూప్ ఇహెచ్ఎస్ హెడ్ డాక్టర్ బాలకృష్ణ, సేఫ్ ఎన్విరాన్ చైర్మన్ వి.వెంకటేశ్వరరావు, పాల్గొంటారు. ఈ సదస్సులో పరిశోధన పత్రాలు సమర్పించేవారు సదస్సు సమన్వయకర్త డాక్టర్ ఎండి ఎస్.రహ్మాన్‌ను 98669 65767 ఫోన్ నెంబరులో సంప్రదించవచ్చు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.